www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 20 ఫిబ్రవరి 2023

5

పశ్చిమ గోదావరి



రైల్వే గేటు రోడ్డును అభివృద్ధి చేయాలని వినతి



స్టేషన్ మాస్టర్‌కు వినతిని అందిస్తున్న నాయకులు

పాలకొల్లు:పాలకొల్లు రైల్వే గేటు వద్ద రోడ్డును అభివృద్ధి చేసి ప్రమాదాలను నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రైల్వే స్టేషన్ మాస్టర్ రామలింగేశ్వరరావుకు సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం సమర్పించారు. పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు మాట్లాడుతూ రైల్వే గేటు లోపల, గేటుకు ఇరువైపులా రోడ్డు పాడై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డును నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రా అజయ్, తిరుమాని శ్రీనివాస్, సోమేశ్వరరావు, సుధాకర్, అజయ్, సత్యనారాయణ, వై.కృష్ణారావు, సిహెచ్.వీరభద్రం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా..!



ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులు తీవ్ర ఇబ్బందులు

రబీలోనైనా సమస్యలు లేకుండా ప్రణాళిక రూపొందించేనా!

వెంటాడిన రవాణా, తేమశాతం నిర్ధారణ, తూకం సమస్యలు

మిల్లర్లకు సొమ్ములు ఎదురు చెల్లించాల్సిన ఘోరమైన పరిస్థితి

సంచులు అందక రైతులు పడ్డ కష్టాలు వర్ణనాతీతం

అడ్డగోలు నిబంధనలతో అన్నదాత అష్టకష్టాలు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రబీ పంట దగ్గరపడుతున్న కొద్దీ రైతుల్లో గుబులు నెలకొంది. ఖరీఫ్‌లో మాదిరిగానే రబీలోనూ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తప్పవా అన్న భయం అన్నదాతను నిద్రలేకుండా చేస్తోంది. రబీలోనైనా ధాన్యం కొనుగోలు సమస్యలు లేకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. రబీ ధాన్యం కొనుగోలు ప్రణాళికల సమయంలో ఖరీఫ్‌లో ఎదురైనా సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తారా.. లేక రైతులను మళ్లీ ఇబ్బందులకు గురిచేస్తారా అన్న చర్చ రైతుల్లో నెలకొంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రబీలో దాదాపు 4.60 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. ఖరీఫ్‌కంటే రబీలో ధాన్యం దిగుబడి అధికంగా రానుంది. రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఖరీఫ్‌లో ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నూతన ధాన్యం కొనుగోలు విధానంలో రైతులు పడిన కష్టాలు అన్నీఇన్నీ కావు. ముఖ్యంగా ఏలూరు జిల్లాలో పరిస్థితి అత్యంత ఘోరంగా కొనసాగింది. ఖరీఫ్ మాసూలు పూర్తయిన తర్వాత ధాన్యం రవాణాకు లారీలు లేక రైతులు పది నుంచి 20 రోజుల వరకూ వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లారీలకోసం ప్రతీరోజు రైతుభరోసా కేంద్రాల చుట్టూ తిరగలేక రైతులు నరకయాతన పడ్డారు. ఇక ధాన్యం పట్టుబడికి గోనె సంచులు లేక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితులు సైతం ఏర్పడ్డాయి. జట్టు కూలీలు దొరక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా తేమశాతం పేరుతో రైతులను పెట్టిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రైతుభరోసా కేంద్రంలో అధికారులు రైతు పండించిన ధాన్యం నుంచి తేమ పరిశీలన చేసి 17 శాతం లోపే ఉందని నిర్ధారణ చేసేవారు. ధాన్యం విక్రయించి మిల్లు వద్దకు వెళ్లిన తర్వాత తేమ 20శాతం ఉందంటూ ధాన్యం లోడు దింపకుండా నిలిపివేసిన సందర్భాలున్నాయి. పెరిగిన తేమశాతానికి తగిన సొమ్ములు రైతులు చెల్లించిన తర్వాత మాత్రమే ధాన్యంలోడు దింపుకున్న పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు మిల్లర్లకు ఎదురు డబ్బులు చెల్లించే దుస్థితి గతంలో ఎన్నడూ చూడలేదు. ఇక తూకం విషయంలోనూ అదే పరిస్థితి నెలకొంది. అధికారులు సూచించిన వేబ్రిడ్జి వద్ద తూకం వేసిన తర్వాత కూడా మిల్లర్లు తూకం తగ్గిందని చెప్పి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఇ-క్రాప్‌లో కౌలురైతుల పేర్లనమోదు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ధాన్యం సొమ్ములు భూ యజమాని ఖాతాలో పడటంతో కౌలురైతులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. పండిన పంటకు సరిపడ సంచులు ఇవ్వకుండా తొలుత 65 సంచులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడంతో అప్పుడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులు అనేక ఆందోళనలు చేసిన తర్వాత 75 సంచులు ఇస్తామని ప్రకటించారు. ముందు 12.5 ఎకరాల ఎకరాల వరకు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తామని నిబంధన విధించి ఇబ్బందులకు గురిచేశారు. ఆ తర్వాత రైతుల నుంచి వ్యతిరేకత రావడంతో మార్పుచేశారు. ఇలా అనేక సమ్యలతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రబీలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆర్‌బికె నిర్ధారించిన తేమ శాతమే ప్రాతిపదిక

ఆర్‌బికె నుంచి వచ్చిన అధికారులు ప్రకటించిన తేమశాతాన్ని నిర్ధారణగా తీసుకోవాలే తప్ప.. మిల్లు వద్దకు ధాన్యం చేరిన తర్వాత సమస్యలు సృష్టించడం వంటివి చేయకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. తేమశాతంలో తేడాలు ఎందుకు వస్తున్నాయో గుర్తించి సింగిల్ విధానంలో తేమశాతం నిర్ధారణ జరగాలి. తేమశాతం పేరుతో మిల్లర్లు రైతుల నుంచి సొమ్ము వసూలు చేయకుండా కట్టడి చేయాలని రైతులు ముక్తంకఠంతో కోరుతున్నారు. రబీలో అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన సంచులు ఇచ్చేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. కౌలురైతుల పేర్లు ఇ-క్రాప్‌లో నమోదయ్యే విధంగా చూస్తే సగం సమస్యలు తగ్గనున్నాయి. 21 రోజుల్లోనే ధాన్యం సొమ్ములు జమయ్యే విధంగా చర్యలు చేపట్టాలి. ఖరీఫ్‌లో ఎదురైన సమస్యలను పరిగణనలోకి తీసుకుని రబీ ధాన్యం కొనుగోలు ప్రణాళికలు రూపొందిస్తేనే రైతులకు మేలు జరుగుతోంది.

ఉపాధ్యాయులపై కక్ష సాధింపు తగదు

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపిమూర్తి



మాట్లాడుతున్న గోపిమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులపై వివిధ యాప్‌లు, బోధనేతర పనులతో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి అన్నారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపిమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షసాధింపును మానుకోవాలని డిమాండ్ చేశారు. బోధనేతర పనులను ఉపాధ్యాయులతో చేయించడం వల్ల విద్యార్థులకు బోధించే సమయం తగ్గిపోవడం, తద్వారా పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలోని తొమ్మిదివేలకు పైగాఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలపై తీవ్రప్రభావం పడుతుందన్నారు. అదనంగా బైజూస్ పేరుతో ఏ రోజుకు ఆ రోజు ట్యాబ్‌లలో సమాచారం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలంటూ ఉపాధ్యాయులపై అదనపు భారం మోపడం సరికాదన్నారు. పది మంది విద్యార్థుల్లోపు ఉన్న పాఠశాలలను మూసివేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం మాట్లాడుతూ సిపిఎస్, ఎన్ఇపిని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 24న చలో ఢిల్లీ పేరుతో జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవఅధ్యక్షులు మార్కండేయులు, సహాధ్యక్షులు రాజశేఖర్, సహాధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా కోశాధికారి పట్టాభిరామయ్య జిల్లా కార్యదర్శులు రత్నరాజు, సాయిరామ్, రామకృష్ణ ప్రసాద్, రామకృష్ణంరాజు, ఏసుబాబు, శివప్రసాద్, శ్రీనుబాబు, కుమార్ బాబ్జీ, కృష్ణమూర్తి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష

86.79 శాతం మంది హాజరు - 1191 మంది గైర్హాజరు

ఏలూరు:ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఏలూరు పట్టణంలో ఏర్పాటు చేసిన 14 పరీక్ష కేంద్రాల్లో 9,014 మంది అభ్యర్థులకు 7,823 మంది అభ్యర్థులు హాజర య్యారు. 1,191 మంది అభ్యర్థులు గైర్హాజయ్యారు. మొత్తం 86.79 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఏలూరు రేంజ్ డిఐజి జి.పాలరాజు, జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగిందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే నిమిత్తంగా ఏలూరు రైల్వేస్టేషన్, బస్టాండ్ వద్ద హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి మ్యాప్ ద్వారా అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను గుర్తించే వెసులుబాటు కల్పించామన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు పోలీసు వారు చర్యలు తీసుకున్నారని చెప్పారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించలేదని, ఏ విధమైన లోపాలూ లేకుండా పరీక్షలు సవ్యంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని డిఐజి తెలిపారు. ఈ తనిఖీల్లో ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్‌పి జివిఎస్.పైడేశ్వరరావు, ఎస్ఐబి ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ ఎం.సుబ్బారావు, ఏలూరు వన్‌టౌన్ సిఐ బి.ఆదిప్రసాద్, ఏలూరు త్రీ టౌన్ ఎస్ఐ వరప్రసాద్, అఖిల్ జామ పాల్గొన్నారు.

పోలీసుల సేవలు భేష్

ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష రాసేందుకు ఏలూరు వచ్చిన అభ్యర్థులకు పోలీసులు ఉత్తమ సేవలందించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేందుకు పోలీస్ యంత్రాంగం తమవంతు కీలకపాత్ర పోషించారు. ఒక అభ్యర్థిని ఏలూరు కొత్తబస్టాండ్ సమీపంలోని సర్‌సిఆర్‌ఆర్ అటానమస్ కాలేజీలో పరీక్ష రాయాల్సి ఉండగా ఆమె వట్లూరులోని సిఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ పరీక్షా కేంద్రం వద్దకు వెళ్లింది. ఆమెకు కేవలం ఐదు నిమిషాలు మాత్రమే సమయం ఉండగా, తాను పరీక్ష రాయాల్సింది ఇక్కడ కాదని గుర్తించింది. తనకల నెరవేరకుండా పోతుందనే ఆందోళనతో తీవ్ర నిరాశలోకి వెళ్లిపోతున్న తరుణంలో ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్‌పి జివిఎస్ పైడేశ్వరరావు స్పందించారు. నాలుగు కిలోమీటర్ల దూరాన్ని నాలుగు నిమిషాల్లోనే ఛేదించి ఆమెను తన కారులో అటానమస్ కాలేజీ పరీక్షా కేంద్రానికి తీసుకువెళ్లారు. అప్పటికే ఆమె హాల్‌టిక్కెట్ నెంబర్‌ను సిఐ ఆదిప్రసాద్‌కు చెప్పటంతో ఏ రూముకు వెళ్లాలో అన్నీ సిద్ధం చేసి ఉంచారు. కారు దిగిన వెంటనే ఆమెను పరీక్ష గదికి చేర్చారు.

అలాగే చింతలపూడి పట్టణానికి చెందిన బేతం నాగలక్ష్మి పరీక్ష రాసేందుకు నగరానికి వచ్చింది. ఏలూరు శనివారపుపేట రోడ్డులోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రంలో ఆమె ప్రిలిమినరీ పరీక్ష రాయాల్సి ఉంది. ఎలాగైనా పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలనే తపనతో పరీక్ష రాస్తోన్న నాగలక్ష్మి కళ్లు తిరగడం, వాంతులతో అనారోగ్యానికి గురైంది. పరీక్ష రాస్తూనే పడిపోయిన నాగలక్ష్మి పరిస్థితిని చూసిన ఏలూరు సిసిఎస్ సిఐ సిహెచ్.మురళీకృష్ణ, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్ పద్మజ వెంటనే స్పందించారు. ఆమెకు ప్రథమ చికిత్స అందించారు. ఆరోగ్యం కుదుటపడే వరకూ ఆమెకు వైద్య సేవలందేలా చర్యలు తీసుకున్నారు.

తారకరత్న మృతి బాధాకరం



తారకరత్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు, టిడిపి నాయకులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సినీ నటుడు నందమూరి తారకరత్న మృతి బాధాకరమని టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి అన్నారు. నందమూరి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో భీమవరంలోని పార్టీ కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలువేసి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ తారకరత్న చిన్నవయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. తారకరత్న సమాజసేవలో ముందుండాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసి ఒకమంచి పాత్రను తీసుకునే తరుణంలో ఇలా జరగడం బాధాకరమన్నారు. పార్టీ నాయకులు మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ తారకరత్న మృతి తెలుగుసినీ పరిశ్రమకు, టిడిపికి తీరనిలోటని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకేరోజు తొమ్మిది చిత్రాలు ప్రారంభించి రికార్డ్ సాధించిన తారకరత్న మన మధ్యలో లేకపోవడం శోచనీయమన్నారు. టిడిపి పట్టణ కన్వీనర్ వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్రలో అత్యంతఉత్సాహంగా పాల్గొన్నారని, ఈ తరుణంలో గుండెపోటుతో కొద్దిరోజులు చికిత్స అనంతరం మృతిచెందడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల నాయకులు పడమట సోమేశ్వరరావు, చిలుకూరి రామకృష్ణంచౌదరి, టిడిపి నాయకులు ఆర్.వెంకన్న, కోరు పృధ్వీశంకర్, మడాను కనకదుర్గ, మైలాబత్తుల ఐజక్‌బాబు, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, గునుపూడి తిరుపాల్, ఎద్దు ఏసుపాదం, పంతం వెంకటసతీష్, కటికల వల్లారావు, చల్లబోయిన గోవింద్, కొండ్రు శ్రీనివాస్, వీరమల్లు సూరిబాబు పాల్గొన్నారు.



మైసూరులో జరిగిన క్లాస్ రూమ్ లైబ్రరీ వర్క్ షాప్‌లో అవార్డు అందుకుంటున్న రాజేంద్రబాబు




ప్రధానోపాధ్యాయులు రాజేంద్రబాబు గీసిన చిత్రం

బహుముఖ ప్రజ్ఞాశాలి.. రాజేంద్రబాబు

బొండాడ మెయిన్ పాఠశాలలో బోధనోపకరణాలు, చిత్రాలతో విద్యాబోధన, పలు అవార్డులు ఆయన సొంతం

ప్రజాశక్తి - కాళ్ల



రాజేంద్రబాబు పాఠ్యపుస్తకాలకు గీసిన చిత్రం

పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబోధనలో ఒక్కొక్కరూ ఒక్కో విధానం ఆలోచిస్తుంటారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి, అవగాహనతో కూడిన జ్ఞానం, నిజజీవితంలో వాటిని అన్వయించుకునే సామర్థ్యం కలిగి ఉండాలంటే విద్యార్థి కేంద్రీకృత విద్య ఎంతైనా అవసరం. అయితే వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తూ, వారి సామర్థ్యాలను పెంచడానికి అవిరళంగా కృషి చేస్తున్నారాయ. ఒకవైపు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ, మరోవైపు చిత్రకారుడిగా రాణిస్తున్నారు. తాను నేర్చుకున్న కళను, విద్యా బోధనకు ఉపయోగిస్తూ విద్యార్థుల్లో ప్రేరణ కలిగించే అనేక చిత్రాలను వేస్తున్నారు. ఆయనే మండలంలోని బొండాడ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుకొండ రాజేంద్రబాబు.

చిత్రకళ సజీవం..

రాజేంద్రబాబు 36 ఏళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. సర్వశిక్షా అభియాన్ జిల్లా రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి మాడ్యూల్స్ తయారు చేశారు. మాడ్యూల్స్‌లో చిత్రాలు గీశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన సిలబస్ తయారీలో పాల్గొని వాటికి అనుగుణంగా చిత్రాలు గీశారు. రాష్ట్ర పప్పెట్రీ అకాడమీలో, సాంఘికోత్పదకత, పని అనుభవంలో శిక్షణ పొందారు. సిసిఆర్‌టి జిల్లా రిసోర్స్ పర్సన్‌గా అనేక మందికి శిక్షణ ఇచ్చారు. విజయవాడ ఇబ్రహీంపట్నంలోని ఎస్‌సిఇఆర్‌టిలో పాఠ్యపుస్తకాల తయారీపై నిర్వహిస్తున్న కార్యశాలలో ఆయన పాల్గొని పిటిఎల్‌ఎం చేతి పుస్తకాలు, సృజన పుస్తకాల కోసం చిత్రాలు గీసి బోధనోపకరణాలు రూపొందించారు. 8వ తరగతికి సంబంధించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సైన్స్, సోషల్, ఉర్దూ పాఠ్యపుస్తకాలపై రాజేంద్రబాబు గీసి చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. 2021లో ఉర్దూ పాఠ్యపుస్తకాల తయారీలో చిత్రకారునిగా పని చేశారు. 2021 ఫిబ్రవరిలో జరిగిన స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో పాల్గొని, రిసోర్స్ పర్సన్స్‌గా శ్రీకాకుళం, విజయనగరం, కడప, కర్నూలు జిల్లాలకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇచ్చారు.

బోధనోపకరణాలు..

సర్వ శిక్షాభియాన్ (సమగ్ర శిక్ష) వారు పాఠశాల ఉపాధ్యాయులకు తయారు చేసుకునేందుకు సరఫరా చేసిన 'చేసి చూద్దాం' టిఎల్‌ఎం హ్యాండ్ బుక్, సృజన' పుస్తకాల తయారీలో రాజేంద్రబాబు చేసిన బోధనోపకరణాలు, గీసిన చిత్రాల గురించి అధికారులు ప్రశంసించారు.

వర్కింగ్ మోడల్స్ ద్వారా బోధన..

విద్యార్థులకు వైయుక్తిక, జట్టు కృత్యాలు ఇస్తూ, అభినయం, నాటికీకరణ, వర్కింగ్ మోడల్స్ ద్వారా బోధన చేస్తూ విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచుతున్నారు. పనికిరాని వస్తువులతో చక్కటి బోధనోపకరణాలు తయారుచేసి బోధనకు వినియోగిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి రిసోర్స్‌పర్సన్‌గా పనిచేసిన రాజేంద్ర బాబు విద్యార్థులకే కాదు, ఉపాధ్యాయులకు కూడా బోధనా పద్ధతులు, టిఎల్‌ఎం తయారీ, ఉపయోగపట్ల అవగాహన కల్పిస్తున్నారు. తరగతి గదిని లైబ్రరీగా ఏర్పాటు చేసి మండల, జిల్లా అధికారులు, ఎస్‌సిఇఆర్‌టి వారి ప్రశంసలు అందుకున్నారు. పిల్లలకు సొంతంగా కథలు చెప్పడం, పుస్తకాలను చూసి చదవడంలో తర్ఫీదునిస్తున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగిఉండడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సిబ్బందిచే ఉపన్యాసాలు, శిక్షణ ఇప్పిస్తున్నారు. చేతుల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ అవార్డు పొందారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, రాష్ట్రస్థాయి మదర్ థెరిస్సా అవార్డు, గురుబ్రహ్మ అవార్డు పొందారు. క్లిప్, క్లాప్స్ మాడ్యూల్స్ రచయితల్లో ఈయన ఒకరు. సిసిఆర్ టి న్యూఢిల్లీ వారు నిర్వహించిన వర్క్‌షాప్‌లో టిఎల్‌ఎం తయారీలో రెండుసార్లు ఉదయపూర్ రాజస్థాన్‌లో, న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో ప్రథమ స్థానం పొందారు.

రాజేంద్రబాబు గీసిన చిత్రాలకు కోర్స్ ఇన్‌ఛార్జి స్వర్ణలత, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి.ప్రతాపరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎస్.సురేష్‌కుమార్ మంచి ప్రశంసలు లభించాయి. రాజేంద్రబాబు కృషికి ఎంఇఒ రవీంద్ర ప్రశంసించారు.

చిత్రకళ పై ఆసక్తి పెంచుకోవాలి..

మానుకొండ రాజేంద్రబాబు, బొండాడ మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



చిన్నతనం నుంచి నేర్చుకున్న చిత్రకళ ఈ రకంగా ఉపయోగపడింది. విద్యార్థులు లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. చిత్రలేఖనం నేర్చుకోవడం వల్ల అనేక సందర్భాల్లో ఉపయోగపడుతుంది.



పేరుపాలెంబీచ్ వద్ద సముద్ర స్నానాలు చేస్తున్న పర్యాటకులు

సాగరతీరం కోలాహలం..

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం బీచ్ ఆదివారం పర్యాటకులతో కళకళలాడింది. సుదూర ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక, ద్విచక్ర వాహనాల్లో బీచ్‌కు ఉదయమే చేరుకున్నారు. పలువురు సముద్ర కెరటాల్లో స్నానాలు చేశారు. చిన్నారులు ఇసుక తేన్నెలపై ఒడ్డుకు కొట్టుకొస్తున్న కెరటాలతో ఆటలాడుకున్నారు. తరువాత ఒడ్డున ఉన్న ఆలయాలను దర్శించుకుని సరివే, కొబ్బరి తోటల్లో సహపంక్తి భోజనాలు చేసి సేద తీరారు.

నెలమూరులో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి - పెనుమంట్ర



ఇళ్లను పరిశీలించి వివరాలు అడుతున్న కేంద్ర బృందం

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నెలమూరులో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను ఆదివారం ఆరుగురుతో కూడిన కేంద్ర బృందం పరిశీలించింది. 2016 - 17, 2017 - 18 సంవత్సరాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారులను అడిగి వివరాలు సేకరించారు. వీటిలో 2016 - 17లో 18 నిర్మాణాల్లో 12 పూర్తికాగా, స్లాబుల దశలో ఉన్న ఆరుగురు లబ్ధిదారులతో మాట్లాడారు. 2017-18లో ఆరుగురు లబ్ధిదారుల్లో నాలుగురు పూర్తిచేయగా, రెండు స్లాబ్ లెవల్‌కి వచ్చిన వారికి మౌలిక సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బృందానికి భీమవరం హౌసింగ్ డిఇ రమణ నేతృత్వం వహించారు. వీరితోపాటు హౌసింగ్ ఎఇ మల్లేశ్వరరావు, ఎన్ఆర్ఇజిస్ టెక్నికల్ అసిస్టెంట్ బాపూజీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - ఉండి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ కొప్పిశెట్టి గంగాధర్‌రావు అన్నారు. ఆదివారం ఉండి కోట్ల ఫంక్షన్ హాల్ వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిగా ప్రతి వాహనదారుడూ హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోకుండా ఉంటారన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వాహనదారులలో సుమారు 65 శాతం మంది, 72 శాతం మంది యువకులు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వారికి జరిమానా తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఒ.శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

సర్రాజు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - కాళ్ల

మాజీ ఎంఎల్ఎ పాతపాటి సర్రాజు ఆకస్మిక మృతి రైతాంగానికి తీరని లోటని కోపల్లె సొసైటీ మాజీ అధ్యక్షులు నంద్యాల రామరాజు అన్నారు. ఆదివారం జక్కరం గ్రామంలో పాతపాటి సర్రాజు సంతాప సభ నిర్వహించారు. సర్రాజు చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జక్కరం గ్రామ రైతులు, వైసిపి, టిడిపి నాయకులు సర్రాజు మృతికి సంతాపం తెలిపారు. ప్రజలు, రైతుల శ్రేయస్సు కోసం మాజీ ఎంఎల్ఎ పాతపాటి సర్రాజు ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకటగోపాల కృష్ణంరాజు తెలిపారు.


విజయం సాధించిన మల్లికార్జున టీమ్

బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో విజేతలు వీరే

ప్రజాశక్తి - పెనుమంట్ర

మహాశివరాత్రిని పురస్కరించుకుని మార్టేరు హైస్కూల్ గ్రౌండ్‌లో శనివారం రాత్రి జరిగిన ఓం నమశ్శివాయ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో సూపర్ సీనియర్స్ టీమ్‌లో శ్రీశైలం మల్లికార్జున టీమ్ కాశీవిశ్వనాథ టీమ్‌పై విజయం సాధించింది. అలాగే సీనియర్స్ టీమ్‌లో ఉమాబ్రహ్మేశ్వర టీమ్ క్షీరా రామలింగేశ్వర టీమ్‌పై విజయం సాధించింది. జూనియర్స్ విభాగంలో సోమేశ్వర టీమ్ భీమేశ్వర టీమ్‌పై విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా వెలగలేరు వైసిపి సీనియర్ నాయకులు కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి, మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిర్ల శ్రీనివాస్‌రెడ్డి, మానవతా మూర్తి, చిర్ల సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ మల్లిఖార్జున శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కిషోర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి ఈ మధ్యనే అండర్-17 ఇయర్స్ టీమ్‌లో జిల్లా తరపున ఆడిన, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, స్కూల్ పిల్లలకు స్కిప్పింగ్ రోప్‌లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.


అన్న సమారాధన కార్యక్రమం

జుత్తిగలో అన్నసమారాధన

ప్రజాశక్తి - పెనుమంట్ర

శివరాత్రి జాగరణ చేసిన యాత్రికులకు ఏటా అన్న సమారాధన ఏర్పాటు చేస్తామని జుత్తిగలో వల్లీ ఉమా వాసుకీ రవి సోమేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి తెలిపింది. ఆదివారం దేవస్థానంలో స్థానికులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుమారు గ్రామస్తులు, పెద్దల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 4500 పైగా స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు వెలగల సోమిరెడ్డి, చిలుకూరి విశ్వనాథ్, గుత్తుల రేవతిస్వాతి, గ్రామ పెద్దలు తమనంపూడి వీర్రెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, గుడిమెట్ల మురళీకృష్ణ, నల్లిమిల్లి విజయ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని ఆత్రేయ జ్యోతిష్యాలయం వద్ద ఆదివారం అన్న సమారాధన చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని మూడు రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం అన్న సమారాధన చేశారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వ్యాఖ్యలకు తాతాజీ ఖండన

ప్రజాశక్తి - పాలకొల్లు


ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడితే జగన్‌ను సైకో అంటున్నారని, సైకో అంటే ఫొటో షూటింగ్ కోసం పుష్కరాల్లో 25 మందిని పొట్టను పెట్టుకోవడం అని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కర్నూల్లో ఇరుకు రోడ్డులో మీటింగ్ పెట్టి ఐదుగురిని చంపారని విమర్శించారు. గుంటూరులో నిత్యావసర వస్తువులు, దుస్తుల పంపిణీ అని చెప్పి ముగ్గురు చావుకి కారణమయ్యారని తెలిపారు. జగన్ గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు అమలు చేయలేకపోతున్నామని బాధపడుతున్నారని, అటువంటి జగన్‌ను సైకో అని పిలిచే రామానాయుడు సైకో అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సరికాదని తెలిపారు.

పోడూరు ఎస్ఐగా లక్ష్మణరావు

ప్రజాశక్తి - పోడూరు

పోడూరు ఎస్ఐగా ఎం.లక్ష్మణరావు ఆదివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన వై.నాగలక్ష్మి నెల రోజుల పాటు సెలవుపై వెళ్లారు. దీంతో స్పెషల్ బ్రాంచ్ నుంచి ఎస్పి ఉత్తర్వుల మేరకు తాత్కాలిక బదిలీపై లక్ష్మణరావు ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


ఎస్ఐగా ఎం.లక్ష్మణరావు


ఎయిర్ వాల్ నుంచి వృథాగా పోతున్న తాగునీరు

తాగునీరు వృథా..

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని రామన్నపాలెం పంచాయతీ పరిధి జెట్టి పాలెం సమీపంలో ఉన్న ఎయిర్ వాల్ నుంచి తాగునీరు వృథాగా పోతోంది. గ్రామంలోని జెట్టిపాలెం ప్రాంతం నుంచి పసలదీవి వరకూ పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. దర్బరేవు డ్రాయిన్‌పై వంతెన ఏర్పాటు చేశారు. సమీపంలో పైప్‌లైన్‌కు ఏర్పాటుచేసిన ఎయిర్ వాల్ నుంచి శుద్ధి జలాల వృథా పోతూ మురుగు కాలువ పాలవుతున్నాయి. సంబంధిత అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని ప్రజల కోరుతున్నారు.

ఆర్‌ఒబి పనుల్లో నాణ్యతా లోపం!

నిర్మాణ దశలోనే పగుళ్లు
కొరవడిన అధికారుల పర్యవేక్షణ
ఆరు నెలలుగా పనులు నిలిపివేత

ప్రజాశక్తి - ఉండి

కత్తిపూడి - పామర్రు జాతీయ రహదారిని ఆనుకుని ఉండి రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ పెరిగిపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు గత ప్రభుత్వ హయాంలో ఆదేశాలు జారీచేసింది. 2020 జనవరి 6న రైల్వేఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.. తరువాత పనులు ప్రారంభించినా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. అయితే రైల్వే గేటు సమీపంలోని గోరింతోట వద్ద కాంక్రీట్ గోడ కట్టకుండా కేవలం సిమెంటుతో గోడ నిర్మించారు. దీంతో సిమెంట్ ప్లేట్లలో పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఎప్పుడు గోడ కూలిపోతుందో అని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. నిర్మాణ దశలోనే పగుళ్లు ఏర్పడ్డాయంటే బ్రిడ్జి పూర్తయి వాహనాల రాకపోకలు జరిగితే కూలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. జాతీయ రహదారి 165లో 1.35 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బ్రిడ్జి కాంట్రాక్టు రూ.90.99 కోట్లు. అయితే నాణ్యత లేకుండా కట్టడం వల్ల ఈ సొమ్ము మొత్తం బూడిద పాలవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడివాడ నుండి భీమవరం వరకూ డబుల్ రైల్వే ట్రాక్ వేయడంతో రైళ్ల సంఖ్య పెరుగుతుందని ప్రయాణికులు సంతోషిస్తుండగా రైళ్ల సంఖ్యను పెంచకుండా కేవలం గూడ్స్ రైళ్ల సంఖ్యను పెంచారు. ప్రతి అరగంటకూ ఒక గూడ్స్ వెళ్లడంతో రైల్వే గేట్ పడిన అరగంట వరకు ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. బ్రిడ్జి పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్య, రైల్వే గేట్ల సమస్య ఉండదని గత 6 నెలల నుంచి ఆర్‌ఒబి పనులు నిలిచిపోవడంతో ఆర్‌ఒబి నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో అని స్థానికులు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్‌ఒబి పనులను వేగవంతం చేయాలని కోరుతున్నారు.


బ్రిడ్జికి సబంధించి నిర్మించిన సిమెంట్ గోడకు ఏర్పడిన పగుళ్లు

పేరుపాలెంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మొగల్తూరు

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడం అభినందనీయమని సర్పంచి తిరుమాని విజయలక్ష్మి నరసింహమూర్తి అన్నారు. ఆదివారం పేరుపాలెం సెంటర్ ప్రాంతంలో విజయవాడలోని మన్వి హాస్పటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన వోసూరి వెంకటస్వామినాడు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వోసూరి రాంబాబు ఏర్పాటు చేసిన శిబిరాన్ని సర్పంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తీర ప్రాంత ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కార్పొరేట్ వైద్యం అందించిన మన్వి హాస్పటల్ యాజమాన్యాన్ని, శిబిరాన్ని ఏర్పాటు చేసిన వోసూరి రాంబాబును సర్పంచి, గ్రామస్తులు అభినందించారు. మాన్వి హాస్పటల్ అధినేత న్యూరో సర్జన్ వోసూరి బాల బాలాజీ, స్త్రీల వైద్య నిపుణురాలు హిమబిందు ఆధ్వర్యంలో న్యూరో సర్జన్ న్యూరాలజీ, ప్రస్తుతి గైనకాలజీ, డెర్మటాలజీ, ఎముకలు కీళ్లు, కార్డియాలజీ, ఆప్తమాలజీ, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, డెంటల్, తదితర వాటికి చెందిన వైద్యులు సుమారు వెయ్యి మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి సూచనలు మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఇనుకొండ కాశీ, కారుమంచి జీవరత్నం, కటికల సూర్యారావు, వనమాల శ్రీను పర్యవేక్షించారు.


రిపోర్టులు పరిశీలిస్తున్న డాక్టర్

ఆలయ అభివృద్ధికి కృషి అభినందనీయం

ఎంఎల్ఎ మంతెన రామరాజు

ప్రజాశక్తి - ఉండి

గ్రామ ప్రజలందరిపైనా దేవుని ఆశీస్సులు ఉండాలని ఎంఎల్ఎ మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. ఆదివారం మహదేవపట్నం గ్రామం పరిధి ఉప్పరగూడెంలోని కోదండ రామస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్వామిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐకమత్యంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఏటా స్వామివారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారిచే గ్రామం చుట్టుపక్కల నుంచి వచ్చిన సుమారు 2000 మందికి అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొక్కా వీరబాబు, నాయకులు గంధం శ్రీనివాసరావు (బుజ్జి), నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మంతెన రామరాజు

రామేశ్వరస్వామి ఆలయం కిటకిట

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట రామేశ్వరస్వామి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన యాత్రికులు సందర్శకులతో ఆచంట కిటకిటలాడుతోంది. ఆదివారం స్థానిక కచేరీ సెంటర్ నుంచి ఆలయం వరకూ రహదారి యాత్రికులతో కిక్కిరిసిపోయింది. స్వామివారి కళావేదికపై ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు యాత్రికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శనివారం రాత్రి ప్రదర్శించిన మాయాబజార్ స్టేజి డ్రామా చూపరులను ఆకట్టుకోవడంతోపాటు ఆలోచింపజేసే విధంగా సాగింది. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో కొనుగోలుదారులతో సందడి నెలకొంది. యాత్రికులకు ఆలయ కమిటీ ఉచిత అన్నదాన సమారాధన ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం గ్రామోత్సవం, మధ్యాహ్నం వెంకీ ఆర్కెస్ట్రా నిర్వహించారు. రాత్రి 8 గంటలకు వసంతా ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో సెలబ్రిటీస్ తన్మెయ్, దొరబాబు రైజింగ్ రాజు దుర్గారావు, తదితరులు, పాల్గొన్నారు. పెనుగొండ సిఐ నాగేశ్వరరావు, ముగ్గురు ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. మహాశివరాత్రి రోజు రామేశ్వర స్వామి వారిని సుమారు 80 వేల మంది యాత్రికులు దర్శించుకున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్ర కుమార్ తెలిపారు. ఉత్సవాలు ముగిసేసరికి సుమారు లక్ష మంది దర్శించుకుంటారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

పాలకొల్లు : మహాశివరాత్రి సందర్భంగా రావణబ్రహ్మ వాహనంపై ఆదివారం స్వామి వారి గ్రామోత్సవం పాలకొల్లు పురవీధుల్లో వైభవంగా జరిగింది. గ్రామోత్సవంలో ఆలయ ఛైర్మన్ కోరాడా శ్రీనివాస్, ఇఒ యాళ్ల సూర్యనారాయణ, ట్రస్టీలు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : శ్రీ ఉమాసోమేశ్వర జనార్ధన స్వామి రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఎంఎల్ఎ శ్రీనివాస్ తనయుడు రవితేజ రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవస్థానం నుంచి సింహాద్రి అప్పన్న దేవస్థానం రోడ్డు, రెస్ట్ హౌస్ రోడ్డు మీదుగా మావుళ్లమ్మ దేవస్థానం వరకూ రథోత్సవం సాగింది. అధిక సంఖ్యలో యాత్రికులు రథోత్సవాన్ని తిలకించారు.


ఆచంటలో కొనసాగుతున్న శివరాత్రి సందడి

జర్నలిస్టు విన్నకోటకు పలువురి సంతాపం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, కళాకారులు విన్నకోట వెంకటేశ్వరరావు అంత్యక్రియలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన మతదేహాన్ని రాజకీయ ప్రముఖులు, నాటక, కళా పరిషత్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, పాత్రికేయులు, కార్మికులు సందర్శించి నివాళులర్పించారు. ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ నివాళులర్పించారు.

సిపిఎం సంతాపం..

విన్నకోటకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, సిఐటియు కార్యదర్శి గుబ్బల సత్యనారాయణ, యర్రా అజయ్, టి.కోటేశ్వరరావు నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. అలాగే విన్నకోట మృతి తీరనిలోటని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి అరటికట్ల రవి సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని రాష్ట్ర మాజీ అధ్యక్షులు డి.సోమసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా జిల్లా ఉపాధ్యక్షులు పిటి వెంకటేశ్వరరావు, ఐజెయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సింహరాజు, కోశాధికారి తోట రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. ఇంకా మండెల అప్పలరాజు, సాంబశివరావు, గోపి, వివిధ పట్టణాలు మీడియా సభ్యులు నివాళులర్పించారు. అనేక నాటక పరిషత్‌లకు, నంది నాటకోత్సవాలకు న్యాయ నిర్ణేతగా పేరు తెచ్చుకున్నారని గజల్ శ్రీనివాస్, వంగా నరసింహారావు, తాళాబత్తుల వెంకటేశ్వరరావు,కె శాంతారావు, యర్రంశెట్టి వెంకట రత్నం, చేగొండి సత్యనారాయణ మూర్తి గుర్తు చేశారు. విన్నకోట మతికి సిఐటియు జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్, కె.రాజరామ్మోహన్ రాయ్ మాట్లాడారు. ఆయన మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు.


విన్నకోట భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం, సోమసుందర్

తారకరత్న మృతికి సంతాపం

ప్రజాశక్తి - మొగల్తూరు

టిడిపి నేత, సినీనటుడు నందమూరి తారకరత్న మృతికి ఆదివారం పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మొగల్తూరులోని గాంధీబొమ్మ సెంటర్లో తారకరత్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, వెలిది ముక్తేశ్వరరావు, దొంగ కనకం, పాల రాంబాబు పాల్గొన్నారు.


తారకరత్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

కాళ్ల : నందమూరి తారకరత్న మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు, టిడిపికి తీరని లోటని ఎంఎల్ఎ మంతెన రామరాజు తెలిపారు. తారకతర్న చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

IN THE COURT OF THE HONBLE VIII[TH] ADDL. DISTRICT JUDGE : ELURU

MVOP No. 232/2022

Between :
Smt. Ootukuri @Utukuri@ Vutukuri Durga and 4 others ... Petitioners
And
Sri V. Aravind Ravi Varma and 2 Others ...... Respondents

పై నెంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన R1 వి. అరవింద్ రవివర్మ, తండ్రి : సోమరాజు, నివాసం : డో.నెం.5-24, ద్వారకా నగర్, ఎమ్. నాగులపల్లి, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా అనువారికి నోటీసులు అమలు కొరకు తేది.21.02.2023న వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Place : Eluru — Date : 19.02.2023

ఇట్లు
ఈ. శ్రీనివాసబాబు, న్యాయవాది,
రోడ్.నెం.2, ఎన్.జి.ఓ. కాలనీ, అమీనాపేట, ఏలూరు.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

E.P. No. 55/2022
O.S. No. 60/2009

Between:
DHR/ వాది: విప్పర్తి ప్రభాకరరావు
AND
JDR's/ప్రతివాద్దు:
1) పీతల చిన నరసింహమూర్తి, S/o. నరసింహమూర్తి, 63 సం॥లు, సా॥ మార్టేరు, పెనుమంట్ర మండలము, తణుకు JCJ.
2) శోడగిరి భీముడు, S/o. పుల్లయ్య, 63 సం॥లు, సా॥ మార్టేరు, పెనుమంట్ర మండలం, తణుకు JCJ.

పై నెంబరు వారంటు గ్రంధము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు Rule 22 నోటీసులు పంపిననూ అమలు జరుగని కారణముగా Substitute of Service ద్వారా అమలు జరుగు నిమిత్తము **ది. 13-3-2023 సం॥రం తేదీనకు** వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order)
SAMSON MERIPO
Advocate for DHR

ముత్యాలమ్మ ఆలయం కిటకిట

ప్రజాశక్తి - మొగల్తూరు

ముత్యాలపల్లి గ్రామంలోని బండి ముత్యాలమ్మ ఆలయం ఆదివారం యాత్రికులతో కిటకిటలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దెందుకూరి రామకృష్ణంరాజు, ఛైర్మన్ కొల్లాటి రామారావు, సిబ్బంది పాలకవర్గ సభ్యులు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రసాద వితరణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 125/2022

వాది: కోనాల బాల రాజేష్ రెడ్డి, తండ్రి: కోనాల శ్రీనివాసరెడ్డి, ఐనపర్రు గ్రామం.
మరియు
ప్రతివాదులు:
డి-1: కుడిపూడి తారకరామారావు, తండ్రి: పల్లయ్య, వ్యాపారం, డో.నెం. 29-61 (కొత్తది) 23-59, రామాలయం వద్ద, పెనుగొండ గ్రామం, పెనుగొండ మండలం.
డి-2: కుడిపూడి మహేష్

ప్రకటన

వాది గారు 1,2 ప్రతివాదుల పై శ్రీ కోర్టు వారి ఎదుట తనఖా బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు 1వ ప్రతివాది కుడిపూడి తారకరామారావు గార్కి కోర్టు ద్వారా R/p ద్వారా సమనులు చాలా పర్యాయములు పంపగా 1వ ప్రతివాది సదరు సమనులు తీసుకొనకుండా ఎవైడ్ అవుతున్నదున పబ్లికేషన్ ఆర్డరు అయినందున మీరు **ది.09-03-2023వ తేదీ ఉదయం గం॥10:00 ని॥లకు** శ్రీ కోర్టు వారి **ఎదుట వ్యక్తి గతంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు కావలసి ఉన్నది.** సదరు విధముగా మీరు హాజరు కానిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా నిర్ణయం తీసుకొనగలరు.

బండారు సుబ్బారావు
అడ్వకేట్, తణుకు.
తణుకు, 13-02-2023. సెల్: 93817 84461

ప్రకటన

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
I.A. 245/2023 in O.S. 61/2023

Between:
Petitioner/ Plaintiffs:
1. Nuli Seetha Mahalakshmi
2. Nuli Sai Kanaka Harsha Praneeth, Represented by General Power of Attorney Holder, Nuli Lakshmana Swami.
(1st Defendant is representative capacity under Order 1 Rule 8 CPC)

Respondents/ Defendants:
1. Karmuri Naga Venkata Ram Kumar, S/o. Venkata Ratnam, Door No. 7-53, Illaparru Road, Sidhantham, TNK JCJC.
2. Karmuri Naga Venkata Satya Murali Pavan Kumar, S/o. Naga Venkata Ram Kumar, Door No. 7-53, Illaparru Road, Sidhantham, TNK JCJC.
3. Karmuri Naga Venkata Satya Durga Sai Teja, S/o. Naga Venkata Ram Kumar, Door No. 7-53, Illaparru Road, Sidhantham, TNK JCJC.
4. Pampana Maheswari, W/o. Srinvias, Door No. 1-9, Rapaka, Iragavaram Mandal, W.G.Dt., TNK JCJC.

వాదులు తమ తరపున 1వ ప్రతివాది యొక్క యితర బాకీదార్ల తరపున Representative Capacity లో 1వ ప్రతివాది 2, 3 ప్రతివాదులతో కలసి 4వ ప్రతివాది పేర వ్రాసిన ది. 02-5-2022వ తేదీ గల Sale Deed చెల్లదని వాదులను యితర Creditors Bind చేయదని వారు వారి బాకీలు రాబట్టుకొనుటకు ది. 02-5-2022వ తేదీ క్రియ దస్తావేజు దాఖలా ఆస్తిపై proceed అగుటకు హక్కు కలదని దావా దాఖలు చేసినందున యిందుకు ఆక్షేపణలు వున్న యెడల **ది. 03-3-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపవలెను. లేని ఎడల పరోక్షమందు తీర్మానించబడును.

D.RADHA,
D.RAVI KUMAR,
Advocates, Tanuku, W.G.Dt.,
Tanuku, 14-02-23. Cell: 98850 12183

PUBLIC NOTICE

శారదా రాజ్‌కుమార్, W/o. Dr. G.A.రాజ్‌కుమార్, Ph.D., IAS (R), A.I.S., హౌసింగ్ కాంప్లెక్స్, బ్లాక్ B, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.2, నటేసన్ నగర్, 2వ మెయిన్ రోడ్, విరుగంబక్కం, చెన్నై, అను నేను ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.., గంటా శ్రీ కృష్ణ దేవరాయలు గారికి చెందిన భూమి ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, యలమంచిలి మండలం, మేడపాడు పంచాయతీ, మేడపాడు గ్రామం తాలూకు:

1వ ప్రతి భూమి వివరాలు:
ఆర్.ఎస్.నెంబర్లు 163/13A య.0.55ట్లు, 162/5B య.0.083/4ట్లు, 162/6B య.0.261/4ట్లు, వెరసి య.0.90ట్లు, 163/1 య.2.04ట్లు భూమి.

2వ ప్రతి భూమి వివరాలు:
ఆర్.ఎస్.నెంబర్లు 238/2 య.1.50ట్లు, 238/3 య.0.62ట్లు, 238/4 య.0.62.ట్లు, 230/5 య.0.21ట్లు, 239/2 య.0.62ట్లు వెరసి య.3.57ట్లు భూమి.

3వ ప్రతి భూమి వివరాలు:
ఆర్.ఎస్.నెంబర్లు 218/3, య.0.09ట్లు, 220/1A, య.1.71ట్లు, 221/1A-1 య.0.22ట్లు, 221/1A-3 య.0.18ట్లు, 221/1A-4 య.0.18ట్లు, 221/1C-2A య.0.25ట్లు, 245/1C-2 య.0.30ట్లు, వెరసి య.2.93ట్లు భూమి.

4వ ప్రతి భూమి వివరాలు:
పశ్చిమ గోదావరి జిల్లా, యలమంచిలి మండలం, పెనుమర్రు పంచాయతీ, పెనుమర్రు గ్రామం తాలూకు ఆర్.ఎస్.నెంబర్లు 124/1 య.0.50ట్లు, 124/2 య.1.24ట్లు, 133/1C-1 య.0.12ట్లు, 133/2D య.0.60ట్లు, 148/2 య.1.16ట్లు, వెరసి య.3.62ట్లు భూమి.

5వ ప్రతి భూమి వివరాలు:
గంటా శాంత కుమారి గారికి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, యలమంచిలి మండలం, మేడపాడు పంచాయతీ, మేడపాడు గ్రామంలోని భూమి ఆర్.ఎస్.నెంబర్లు 238/6 య.0.43ట్లు, 238/7 య.1.20ట్లు, 257/1 య.1.64ట్లు, 263/2 య0.02ట్లు, వెరసి య.3.29ట్లు భూమి.

పై తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తి యావత్తు నా స్వాధీన హక్కు భుక్తములో ఉండి యున్నది. దినిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోపు ఈ క్రింద చిరునామాకు తెలియచేయగలరు.

ఇట్లు
శారద రాజ్‌కుమార్
W/o. Dr.G.A. రాజ్‌కుమార్, Ph.D., IAS (R), A.I.S., హౌసింగ్ కాంప్లెక్స్, బ్లాక్ B, 2వ అంతస్తు, ఫ్లాట్ నం. 2, నటేసన్ నగర్, 2వ మెయిన్ రోడ్, విరుగంబక్కం, చెన్నై-600092